# గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి

- కలెక్టర్ అనురాగ్‌జయంతి



విజేతలకు మెడల్స్ అందించి అభినందిస్తున్న కలెక్టర్ అనురాగ్‌జయంతి

గంభీరావుపేట, అక్టోబర్ 16: గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు విద్యతోపాటు ఆటలాడుతూ రాష్ట్రస్థాయిలో గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. మండలంలోని నర్మాల గురుకుల పాఠశాలలో సోమవారం 9వ జోనల్ స్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు గౌరవ వందనంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. 9వ జోనల్ స్థాయి 13 గురుకుల పాఠశాలల నుంచి 1105 మంది విద్యార్థులు 13వ తేదీ నుంచి పాఠశాలలో నిర్వహిస్తున్న ఆయా క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌తోపాటు జ్ఞాపికలను కలెక్టర్ అందించి అభినందించారు. ఇక్కడ గురుకుల పాఠశాలల ఉప కార్యదర్శి శ్రీనివాస్, ఆర్‌సీవో మేరీ యేసుపాదం, పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, తహసీల్దార్ భూపతి, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, క్రీడాకారులు ఉన్నారు.

# ప్రగతిని చూసి పట్టంకట్టండి

- మానకొండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి



రామోజీపేటలో కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 16: ఆరవై ఏండ్లల్లో జరుగని అభివృద్ధిని కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత తొమ్మిదిన్నర ఏండ్లల్లోనే చూసి చూపించాం.. గ్రామాల్లో జరిగిన ప్రగతి చూసి మరోసారి పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టంకట్టండి.. అని మానకొండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ కోరారు. సోమవారం ఆయన రామోజీపేట గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు ఘనస్వాగతం పలికి సత్కరించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణురావు, సర్పంచ్ కంకటి మదనవ్వ, ఎంపీటీసీ ఒగ్గ నర్సయ్య, నాయకులు సత్తిరెడ్డి, పసుల బాలరాజు, రవి, తిరుపతి, మల్లయ్య పాల్గొన్నారు.

## 21న పోలీసుల అమరవీరుల దినోత్సవం

తెలంగాణ చౌక్, అక్టోబర్ 16: పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాల స్మరణలో భాగంగా ఈనెల 21న పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరవీరుల సంస్మరణలో భాగంగా 21 నుంచి 31 జాతీయ ఐక్యతా దినోత్సవం(సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతి) వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీస్ విధులు, త్యాగాలు, సాంకేతిక వినియోగం, ప్రజలకు రక్షణలో సేవలు మొదలగు విషయాలు ప్రజలకు తెలియజేస్తామన్నారు. వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధికి అధ్యయనం చేయాలి

కలెక్టరేట్, అక్టోబర్ 16 : గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం గ్రామస్థాయి అధికార యంత్రాంగం పనితీరును క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో జిల్లాలో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్‌కు సంబంధించిన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ ఫౌండేషన్ ట్రైనింగ్‌లో భాగంగా డా.మర్రి చెన్నారెడ్డి ఇనిస్టిట్యూట్, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐదు రోజుల క్షేత్రస్థాయి శిక్షణ కోసం కేటాయించిన అధికారులతో ఏసీ గౌతంరెడ్డి సమావేశమయ్యారు. అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించి వివరాలను శిక్షణ అధికారులకు తెలియజేస్తూ సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటనపై పలు సూచనలు చేశారు. ఇక్కడ ఏడీఆర్‌డీవో సీహెచ్ మదన్‌మోహన్, డీపీవో రవీందర్, ఎంటీసీ, డీటీసీ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ఇనిస్టిట్యూట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ భిక్షపతి, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌కు అఖండ విజయం ఖాయం

- లక్షకుపైగా మెజార్టీ
- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు
- బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 16: మంత్రి కేటీఆర్‌కు అఖండ విజయం తథ్యమని, లక్షకుపైగా మెజార్టీ ఖాయమని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోనీ బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీ, ఓబులాపూర్ గ్రామాల్లోంచి బీజేపీ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఏఎంసీ డైరెక్టర్ బైరి రమేశ్ ఆధ్వర్యంలో 20 మంది నాయకులు చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరుతున్న బీజేపీ నేతలకు పార్టీ కండువాలను కప్పి సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిని అభినందించారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, మంత్రి కేటీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ, తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ పార్టీయే అని, మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించబోతున్నారన్నారు. మంత్రి కేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ ఖాయమని తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. బీఆర్ఎస్ లోకి చేరిన నేతలు మంత్రి కేటీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని, కడుపులో పెట్టి చూసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, ఎంపీటీసీ కోడి అంతయ్య, సిలువేరి నర్సయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగెల రాజు, మాజీ ప్యాక్స్ చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి, కుంబాల మల్లారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ అబ్బాడి అనిల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బైరి రమేశ్, కందుకూరి రామాగౌడ్, బీఆర్ఎస్ తంగళ్లపల్లి టౌన్ అధ్యక్షుడు బండి జగన్, కట్ట రవి, ఉపసర్పంచ్ సాయిరాం, వార్డుసభ్యుడు బొద్దుల రాజేశ్, కారంపురి మహేశ్, సదుల భాస్కర్, భిక్షపతి, బూర యాదగిరి, వెంకటరంగం, దుర్గయ్య, కనకరాజు, తోకల మహేశ్ ఉన్నారు.



బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్న నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

### బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు వీరే..

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి ఇందిరమ్మ కాలనీ, ఓబులపూర్‌కు చెందిన నాయకులు భారీగా చేరారు. వీరిలో వేముల కిషన్, జక్కని చంద్రశేఖర్, చిందం నరేశ్, బాబు, మడిపడిగె నరసింహులు, శ్రీపతి శ్రావణ్, ఎనగందుల శేఖర్, అంకారపు పద్మ, కొలనూరి లింగవ్వ, సిరిపురం విజయ, గుండు నారాయణ, భారత మధు, ఎనగందుల శంకర్, జిందం మధు, దేవయ్య, అంకారపు చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# ప్రగతి సారథి కేసీఆర్‌ను ఆశీర్వదించాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 16: ప్రగతి సారథి సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చి, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను ఆశీర్వదించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మా నస, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో కార్మిక క్షేత్రమైన రాంనగర్‌లో ఎంపీపీ పడిగెల మానస, పార్టీ నేతలతో కలిసి ప్రచారం చేశారు. కార్మికులను కేసీఆర్ సభకు రావాలని ఆహ్వానించారు. అనంతరం కస్బెకట్కూర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. సారంపల్లిలో ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి పార్టీ మ్యానిఫెస్టో పత్రాలతో ప్రచారం చేశారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, పుర్మాణి రాంలింగారెడ్డి, పడిగెల రాజు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సర్పంచ్ అంకారపు అని త, ఎంపీటీసీ కోడి అంతయ్య, బండి జగన్, అంకారపు రవీందర్, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, క్యా రం జగత్, కందుకూరి రామాగౌడ్, ప్యాక్స్ చైర్మన్లు, బండి దేవదాస్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సద్ద రోజా, ఆవునూరి వెంకట్రాములు, గుగ్గిల్ల అంజయ్యగౌడ్, ఆంజనేయులు, కొయ్యడ రమేశ్, అడ్డగట్ల భాస్కర్, బెల్లె దేవయ్య, జూపల్లి వెంకట్రావు, కిశన్‌గౌడ్, వెంకట్రావు, దుర్గయ్య, సరళ, సత్తవ్వ, లక్ష్మణ్ ఉన్నారు.



తంగళ్లపల్లి మండల కేంద్రంలో కార్మికులను సభకు ఆహ్వానిస్తున్న ఎంపీపీ మానస, సర్పంచ్ అనిత, నేతలు



ముస్తాబాద్ : బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

# బీఆర్ఎస్‌లోకి చేరికలు

ముస్తాబాద్, అక్టోబర్ 16 : మండల కేంద్రంలో 40 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు ఎండీ నవాజ్, సుంచు కృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు నేతృత్వంలో పార్టీ కార్యాలయంలో 40 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తుల అంజయ్య, ఉమ్మడి జిల్లా కోఆప్షన్ సభ్యుడు సర్వర్‌పాషా, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు అన్వర్, కోడె శ్రీనివాస్, శీలం స్వామి, జాంపెల్లి దేవయ్య, జహంగీర్, గణేశ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ వెంటే.. మేమంతా

- మంత్రి కేటీఆర్‌కు పద్మశాలీ, వస్త్ర వ్యాపార సంఘం నాయకుల మద్దతు

సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 16: సిరిసిల్లను సిరులఖిల్లాగా అభివృద్ధి చేసిన మీ వెంటే మేమంతా ఉంటామని పట్టణ పద్మశాలీ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పట్టణ పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు గాజుల బాలయ్య ఆధ్వర్యంలో సమావేశమై, ఏకగ్రీవ తీర్మానం చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసి తీర్మాన కాపీ అందించారు. ఇక్కడ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పట్టణ పద్మశాలీ సంఘం కార్యదర్శి మండల సత్యం, జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో కేటీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఇక్కడ అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, కార్యదర్శి గౌడ రాజు, ఉపాధ్యక్షుడు ఏనుగుల ఎల్లయ్య, సహాయ కార్యదర్శి సాప గణేశ్, గాద విష్ణు ఉన్నారు. సిరిసిల్ల,వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థులైన మంత్రి కేటీఆర్, చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు దివ్యాంగులు సంపూర్ణ మద్దతు పలికారు. కార్యక్రమంలో దివ్యాంగుల సమితి నాయకులు దొంతినేని చంద్రరావు, నులుగొండ శ్రీనివాస్‌తోపాటు దివ్యాంగులు ఉన్నారు.



మంత్రి కేటీఆర్‌కు ఏకగ్రీవ తీర్మాన కాపీని అందజేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

## మంత్రి గంగుల, వినోద్, కేకే వాహనాల తనిఖీ

బోయినపల్లి, అక్టోబర్ 16: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే కేశవరావు వాహనాలను బోయినపల్లి మండలం కొదురుపాక చెక్‌పోస్టులో తనిఖీ చేశారు. కరీంనగర్ నుంచి సిరిసిల్ల వెళ్తున్న సమయంలో ఈ సందర్భంగా కొదురుపాక చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేయగా వారు సహకరించారు. తనిఖీ అనంతరం వారు సిరిసిల్ల వెళ్లారు.

## 'ప్రజాశీర్వాద సభకు తరలి రావాలి'

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ పాల్గొనే ప్రజాశీర్వాద సభ విజయవంతం కోసం పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సోమవారం సీఎం పాల్గొనే సభకు రావాలని ఇంటింటా ప్రచారం చేశారు. కోరుట్లపేట, సింగారం, గొల్లపల్లి, అక్కపల్లిలో విస్తృత ప్రచారం చేశారు.